## రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్‌కు సోలీపూర్ విద్యార్థులు

ఖిల్లాఘణపురం, డిసెంబర్ 16: కామారెడ్డిలో ఈనెల 16,17, 18 తేదీల్లో నిర్వహించే రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ హాకీ పోటీలకు మండలంలోని సోలీపూర్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు పీఈటీ మన్నెం తెలిపారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని బాలకిష్టయ్య క్రీడాప్రాంగణంలో ఈ నెల 11న నిర్వహించిన హాకీ సెలక్షన్స్‌లో ఎస్‌జీఎఫ్ అండర్-14 విభాగంలో పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న అనూష, శిరీష, నాగేశ్వరి, 9వ తరగతి చదువుతున్న రాకేశ్ పాల్గొని ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. అదేవిధంగా అండర్-17 విభాగంలో 10వ తరగతి చదువుతున్న అరుణ్, శివకుమార్ కూడా ఎంపికయ్యారని తెలిపారు. వీరిని పాఠశాల హెచ్ ఎం జయశంకర్, పీఈటీ మన్నెం, ఎస్ఎంసీ చైర్మన్ నర్సింహ అభినందించారు.

## ఉన్నత విద్యను అందించాలి

ధన్వాడ, డిసెంబర్ 16 : ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉన్నతమైన విద్యా బోధన చేయాలని నారాయణపేట అదనపు కలెక్టర్ మయాంక్‌మిట్టల్ ఉపాధ్యాయులకు సూచించారు. శనివారం మండలంలోని మందిపల్లి మండల పరిషత్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించే పాఠాలను శ్రద్ధగా విని అర్థంకాకపోతే ఉపాధ్యాయులతో మళ్లీ అడిగి చెప్పించుకోవాలని పేర్కొన్నారు.

## విద్యార్థులు ఇష్టపడి చదవాలి

నారాయణపేటరూరల్, డిసెంబర్ 16 : విద్యార్థులు కష్టంతో కాకుండ ఇష్టంతో చదవాలని అప్పుడే అనుకొన్న లక్ష్యాలను సాధించవచ్చని లక్ష్మీపూర్ సర్పంచ్ రామ్మోహన్ అన్నారు. శనివారం పేట మండలంలోని లక్ష్మీపూర్‌లో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి విద్యార్థుల ప్రగతిని వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎం జనార్దన్‌రెడ్డి, ఎంపీటీసీ బాలమణి, ఎస్ఎంసీ చైర్మన్ జయప్రకాశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహిళలకు ఆర్థిక స్వావలంబన సాధిస్తారు

మరికల్, డిసెంబర్ 16 : మహిళా సంఘాలకు రుణాలు ఇవ్వడంతో మహిళలు తమ ఆర్థిక స్వావలంబన చేసుకొని ఆర్థికంగా స్థిరపడుతారని యూకో బ్యాంక్ జోనల్ మేనేజర్ శ్రీకాంత్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో మహిళా సంఘాల రుణ మేళాలో సుమారు రూ.2.20కోట్ల రుణాలు అందజేశారు. కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు జీవన్‌శెట్టి, రవికుమార్, రాంనాయక్, పాషా, ప్రకాశ్, ఏపీఎం చెన్నప్ప, సీసీలు సుజాత, బాలసుధ, లక్ష్మి, జయశ్రీ, పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు

పెద్దమందడి, డిసెంబర్ 16: మండల కేంద్రంలోని చెన్నకేశవ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను చర్చించేందుకు శనివారం ఆలయంలో నిర్వాహకులు, మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు సత్యారెడ్డి ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో బ్రహ్మోత్సవాలపై చర్చించి అన్నిఏర్పాట్లు పూర్తిచేసి వైభవంగా నిర్వహించాలని గ్రామపెద్దలు, ఆలయ నిర్వాహకులు సత్యారెడ్డి సూచించారు. సమావేశంలో సర్పంచ్ వెంకటస్వామి, సింగిల్‌విండో డైరెక్టర్ నరేశ్, కుమార్, సత్యనారాయణ, స్కూల్ చైర్మన్ రవికుమార్, ఉపసర్పంచ్ రామచంద్రయ్య, పాల్గొన్నారు.

## దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

అమరచింత, డిసెంబర్ 16 : ప్రభుత్వం విద్యార్థులకు కేజీ నుంచి పీజీ వరకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తున్నదని, విద్యాభివృద్ధికి కొంత మంది దాతలు ముందుకు వచ్చి సహకరిస్తున్నారని ఆ సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ సూచించారు. శనివారం అమర చింత జెడ్పీహెచ్‌ఎస్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు రూ.10 వేలు, తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు రూ.8 వేలు, ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు రూ.6 వేలు చొప్పున మొత్తం తొమ్మిది మంది పేద విద్యార్థులకు పాఠశాల పూర్వ విద్యార్థి, విశ్రాంత బ్యాంక్ ఉద్యోగి గుడిపాల వెంకటనాథం ఆయన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అందజేశారు. అదేవిధంగా పాఠశాలలో 12 సీసీ కెమెరాల కు కూడా ఏర్పాటు చేయించగా ప్రస్తుతం ఆయన విదేశీ పర్యటనలో ఉండడంతో ఆయన తరపున పాఠశాలకు వచ్చిన సహ చారుడు శ్యాంసుందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, అమరచింత ఎత్తిపోతల సంస్థ మాజీ అధ్యక్షుడు సౌజన్యరెడ్డి చేతుల మీదుగా పాఠశాలకు అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు నాగభూషణంగౌడ్, విశ్రాంత ఉపాధ్యాయుడు గోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు రాము, రాజేశ్, విమల పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల అభివృద్ధికి పాటుపడాలి

• బాధ్యతలు స్వీకరించిన లోకల్ బాడీ అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వర్



బాధ్యతలు స్వీకరించిన లోకల్ బాడీ అదనపు కలెక్టర సంచిత్ గాంగ్వర్‌కు స్వాగతం పలుకుతున్న అధికారులు

వనపర్తి,డిసెంబర్ 16: జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలను బలోపేతం చేసి జిల్లా అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అదనపు లోకల్ బాడీ కలెక్టర్ సంచిత్ గాంగ్వర్ తెలిపారు. శనివారం ఐడీవోసీలోని తన చాంబర్‌లో బాధ్యతల ను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల్లో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. అందుకు లోకల్ అధికారులు తనతోపాటు కలిసి అభివృద్ధికి తోడ్పాటునందించాలని కోరారు. అంతకుముందు అదనపు రెవెన్యూ కలెక్టర్ తిరుపతిరావు లోకల్ బాడీ బాధ్యతలను సీటీసీపై సంతకం చేసి నూతన అదనపు లోకల్ కలెక్టర్ గాంగ్వర్‌కు బాధ్యతలు అప్పగించారు. బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్‌కు ఏవో భాను ప్రకాశ్, డీఆర్డీవో పీడీ నర్సింహ, పూలమొక్కను అందించి స్వాగతం పలికారు. కార్య క్రమంలో మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, జిల్లా సంక్షేమశాఖ అధికారి రామమహేశ్వరరెడ్డి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు.

# ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి

నారాయణపేట టౌన్, డిసెంబర్ 16 : జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. శనివారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన డీఎల్ఎస్‌సీ సమా వేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీస్, రెవెన్యూ, గనులు, భూగర్భ జలాల శాఖ అధికారులతో 13 టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. మన ఇసుక మన వాహనం ద్వారా సుల భంగా ఇసుకను తీసుకోవచ్చన్నారు. జిల్లాలో మన ఇసుక మన వాహనం పురోగతి సాధిస్తుం దని, అవసరమైతే ఇసుక ధరను తగ్గించేందుకు సిద్ధమన్నారు. ఎస్పీ యోగేశ్‌గౌతమ్ మాట్లాడు తూ ఇసుక రీచ్‌లను ఎప్పటికప్పుడు సీఐలు, ఎస్సైలు పర్యవేక్షించాలన్నారు. మైనింగ్ శాఖ ఏడీ విజయ్‌భాస్కర్ మాట్లాడుతూ పట్టా భూముల్లో ఇసుక తరలించడానికి డీఎల్ఎస్‌సీ అనుమతి తీసుకోవాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు మయాంక్ మిట్టల్, అశోక్‌కుమార్, సీఐలు, ఎస్సైలు, ఎక్సైజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

**చనిపోయిన వారి పేర్లను తొలగించాలి..**

చనిపోయిన వారి పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించాలని కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. శనివారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో తాసీల్దార్లు, సూపర్‌వైజర్లు, బీఎల్‌వోలతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల కోసం తయారు చేసే ఓటరు జాబితాలో తప్పులు లేకుండా చూడాలన్నారు. చనిపోయిన వారి పేర్లను గ్రామ పంచాయతీ సెక్రటరీ వివరాల చేశక తొలగించాలని సూచించారు. వచ్చే జనవరి 1 నుంచి 18 ఏండ్లు పైబడిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు మయాంక్ మిట్టల్, అశోక్‌కుమార్, ఆర్డీవో రాంచందర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీహర్ష

## ట్రాఫిక్ సిగ్నల్ రూల్స్ పాటించాలి

కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట, డిసెంబర్ 16 : ప్రజలు వాహనదారులు ట్రాఫిక్ సిగ్నల్ రూల్స్ పాటించాలని కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. శనివారం పట్టణంలోని సత్యనారాయణ చౌరస్తాలో అధునాతన ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్యలు దృష్టిలో ఉంచుకొని ప్రజల సౌకర్యార్థం ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేశామన్నారు. ఎస్పీ యోగేశ్ గౌతమ్ మాట్లాడుతూ పట్టణంలో ఎప్పుడూ రద్దీగా ఉండే సత్యనారాయణ చౌరస్తాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో డీసీఆర్‌బీ డీఎస్పీ వెంకటేశ్వరరావు, సీఐలు రవిబాబు, రాంలాల్, ఎస్సైలు విజయ్‌కుమార్, పర్వతాలు పాల్గొన్నారు.

## విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలగాలి

ఊట్కూర్, డిసెంబర్ 16 : విద్యార్థులు సత్ప్రవర్తనతో తోటి విద్యార్థుల పట్ల స్నేహంగా మెలగాలని పోలీస్ కళాబృందం సభ్యుడు సురేందర్ గౌడ్ అన్నారు. జిల్లా ఎస్పీ యోగేష్‌గౌతం ఆదేశాల మేరకు శనివారం మండలంలోని చిన్న పొర్ల జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు పోలీస్ కళా బృందం ఆధ్వర్యంలో బాలకార్మిక వ్యవస్థ, సైబర్ నేరాలు, సెల్‌ఫోన్ అతిగా వినియోగించడం వల్ల ఏర్పడే అనర్థాలు, రోడ్డు భద్రతా నియమాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ సురేందర్‌గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచి క్రమశిక్షణ తో చదువుకోవాలని, తల్లిదండ్రులు, పెద్దలు, గురువులను గౌరవించాలన్నారు. విద్యార్థి దశలో సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండాలన్నారు. మహిళలు, ఆడపిల్లలను ఎవరైనా లైంగికంగా మానసికంగా, శారీరకంగా వేధించిన, ర్యాగింగ్ చేసిన ధైర్యంగా పోలీసులకు తెలపాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ కళాబృందం సభ్యులు శేఖర్, లింగన్న, కల్యాణి పాల్గొన్నారు.

## ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

ఊట్కూర్, డిసెంబర్ 16: ప్రభుత్వ వసతులను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. స్థానిక జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలకు మంజూరైన పీఎంశ్రీ డిజిటల్ బోర్డులను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, విద్యార్థులు క్రమ శిక్షణ పట్టుదలతో చదివి గ్రామానికి, తల్లిదండ్రులకు గుర్తింపు తేవాలన్నారు. అదేవిధంగా జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, నిడుగుర్తి యూపీఎస్‌తోపాటు పలు ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో టీచర్స్, పేరెంట్స్ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం, నాణ్యమైన విద్య, మౌలిక వసతులను పేరెంట్స్‌కు వివరించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రేమకుమారి, సురేశ్, లక్ష్మారెడ్డితోపాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పిల్లలకు సమయాన్ని కేటాయించాలి

పెద్దమందడి, డిసెంబర్ 16: తల్లిదండ్రులు తమ పిల్లలతో కొంత సమయం కేటాయించాలని జిల్లా మానిటరింగ్ అధికారి మహానంది, సెక్టోరియల్ అధికారి యుగంధర్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని మనిగిల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందు గా పాఠశాలలో అమలవుతున్న ఉన్నతి, లక్ష్య కార్యక్రమాలు, 10వ తరగతి ప్రత్యేక తరగతులపై హెచ్ఎం విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తల్లిదండ్రులు ప్రతిరోజూ తమ పిల్లలతో కొంత సమయం కేటాయించాలని, ఏయే అంశాలు బోధించారో వింటూ ఉండాలని సూచించారు. ఉపాధ్యాయులు ఉన్నతి కార్యక్రమ వివరాలు ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలన్నారు. మొబైల్ ఫోన్లకు తమ పిల్లలు బానిస కాకుండా గమనిస్తూ ఉండాలన్నారు. పాఠశాల పూర్వవిద్యార్థి బాల్‌రెడ్డి అందజేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను వినియోగించుకోవాలని సూచించారు. తెలుగు, ఆంగ్లంలో మంచి సామర్థ్యాలు సాధిస్తున్నారని తల్లిదండ్రులు ప్రతి స్పందించినందుకు వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి పలు సూచనలు, సలహాలు చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల ప్రోత్సాహం అవసరం

మక్తల్ టౌన్, డిసెంబర్ 16 : విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలంటే తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో అవసరమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. శనివారం మక్తల్ మండలంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో పేరెంట్స్‌తో ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల హెచ్ఎంలు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రగతిని సాధించాలంటే తల్లిదండ్రుల సహకారం ఎంతో సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న ప్రతి విద్యార్థిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యా బోధన చేస్తున్నట్లు గుర్తు చేశారు. సమావేశాల్లో ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రతిరోజూ పిల్లలను బడికి పంపాలి

మల్దకల్, డిసెంబర్ 16: ప్రతిరోజూ పిల్లలను బడికి పంపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని అమరవాయి జెడ్పీహెచ్ఎస్ జీహెచ్ఎం నరేశ్ పేర్కొన్నారు. శనివారం పాఠశాల ఆవరణలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీహెచ్ఎం మాట్లాడుతూ.. 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఉన్నతి అనే ప్రోగ్రాం ద్వారా వారికి వచ్చిన మార్పుల వివరాలను తల్లిదండ్రులకు వివరించారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. అలాగే పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేకంగా లక్ష్య అనే ప్రోగ్రాం ద్వారా మంచిమార్కులు వచ్చిన విద్యార్థుల వివరాలను తల్లిదండ్రులకు వివరించారు. రాష్ట్రస్థాయిలో ఇటీవల నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో కేశవర్ధన్ మొదటి ర్యాంకు సాధించినందుకు అలాగే ఏడో తరగతి చదువుతున్న విద్యార్థిని శివనందిని చిత్రలేఖనంలో రాష్ట్రస్థాయికి ఎంపికకావడంపై హెచ్ఎంతోపాటు ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు విద్యార్థుల తల్లిదండ్రులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పెద్దగోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయుల బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## యాసంగి సాగుపై అవగాహన

గోపాల్‌పేట, డిసెంబర్ 16: మదనాపురం కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో కేవీకే శాస్త్రవేత్తలు శనివారం రేవల్లి మండలంలోని చెన్నారంలోని రైతులకు యాసంగి పంటల సాగు, యాజమాన్యం, తెగుళ్ల నివారణ వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా కేవీకే శాస్త్రవేత్త రాజేందర్, మండల వ్యవసాయ అధికారి అనిల్‌కుమార్ మాట్లాడుతూ.. రైతులు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం వచ్చే పంటలను ఎంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గొల్లపల్లి, చీర్కపల్లి రైతు బంధు గ్రామ అధ్యక్షుడు అర్జున్‌రావు, రాములు ఎంపీటీసీ శాంతయ్య, మాజీ సర్పంచ్ సింగోటం, ఎంపీటీసీ స్వామిరెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం భోజనం అందించాలి

మాగనూర్, డిసెంబర్ 16 : ప్రభుత్వపాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని, అందులో వారంలో మూడు రోజులు గుడ్లు ఇవ్వాలని మండల విద్యాధికారి వెంకటయ్య వంట ఏజెన్సీవారిని ఆదేశించారు. శనివారం మాగనూర్‌లోని ప్రాథమికోన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. అనంతరం బైరంపల్లి పాఠశాలలో నిర్వహించిన పేరెంట్స్ మీటింగ్ ను నోడల్ అధికారి వెంకటయ్య పరిశీలించారు. ఎంఈవో వెంట నోడల్ అధికారి వెంకటయ్యతోపాటు హెచ్ఎంలు శివరాజ్, శ్రీనివాసులు, ఉపాధ్యాయులు దీప, రేఖ తదితరులు ఉన్నారు.